అటు తొలి ఏకాదశి.. ఇటు మొహర్రం


రఘునాథపాలెం: వీవీపాలెంలోని రామాలయంలో స్వామివారు


ఖమ్మంగాంధీచౌక్: ముస్తాబైన లక్ష్మీనరసింహ స్వామి


అమ్మవారిని దర్శించుకుంటున్న చిన్నారి

అంతటా బుధవారం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. హిందూ, ముస్లింల పండుగలు ఒకే రోజు రావడంతో వేడుకలు జరుపుకున్నారు. హిందువుల తొలి పండుగ తొలి ఏకాదశి సందర్భంగా దేవాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. ఇక మొహర్రం సందర్భంగా సాయంత్రం నగరంలో పీరీల ఊరేగింపు సాగింది. పీరీల చావడిలోని పీరీలను శోభాయాత్రగా వెళ్లి నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


అభయ వేంకటేశ్వరస్వామి ఆలయంలో భజన చేస్తున్న భక్తులు


ఖమ్మంగాంధీచౌక్: రంగనాయకుల గుట్టపై స్వామికి అభిషేకం చేస్తున్న అర్చకులు


స్తంభాద్రి గుట్టపై అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు


కుసుమంచిలో పీరీలను ఊరేగింపు ఇలా..


పీరీలను ఊరేగిస్తున్న ముస్లింలు


చిన్నారిని మొక్కిస్తున్న దృశ్యం


ఖమ్మంలో పీరీని ఊరేగింపుగా తీసుకొస్తున్న ముస్లింలు


కామేపల్లి: తాళ్లగూడెం తిరుపతమ్మతల్లి దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


ఖమ్మంగాంధీచౌక్: శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో భక్తుల పూజలు


బ్రాహ్మణబజార్ చౌరస్తాలో పీరీల ఊరేగింపులో పాల్గొన్న జనం


కామేపల్లిలో పీరీలను ఊరేగిస్తున్న గ్రామస్తులు


తిరుమలాయపాలెం: సుబ్లేడులో..

క్లుప్తంగా

డీఎంగా బాధ్యతలు స్వీకరించిన దినేష్


డీఎంకు శుభాకాంక్షలు చెబుతున్న ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: ఆర్టీసీ ఖమ్మం డిపో మేనేజర్‌గా పి.దినేష్‌కుమార్ బుధవారం విధుల్లో చేరారు. ఇటీవల జరిగిన బదిలీల్లో ఆయనను ఖమ్మం డీఎంగా కేటాయించడంతో ప్రస్తుతం డీఎంగా ఉన్న శ్రీనివాస్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన డీఎంకు ఉద్యోగులు, సిబ్బంది, కార్మిక సంఘాల నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

రుణమాఫీ సంబరాల్లో పాల్గొనండి

ఖమ్మంరూరల్/కూసుమంచి/రఘునాథపాలెం: రైతులకు తొలి విడతలో రూ.లక్ష పంట రుణమాఫీని నేడు(గురువారం) ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించనుండగా.. ఆయా మండలాల్లో సంబరాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు కూసుమంచి ఏడీఏ విజయచంద్ర, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి, రఘునాథపాలెం వ్యవసాయ శాఖాధికారి భాస్కర్‌లు బుధవారం కోరారు. దీంతో పాటు రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి నిర్వహిస్తున్నందున రైతులు కూడా పాల్గొనాలని కోరారు.

దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ కమిటీ నియామకం


నూతనంగా ఎన్నికైన కమిటీ బాధ్యులు

ఖమ్మంమయూరిసెంటర్: దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలిగా పమ్మి అనిత నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు బుధవారం సంస్థ ఫౌండర్, చైర్మన్ బి.వెంకటేశ్వరరాజు, వైస్ చైర్మన్ కళ్యాణి చౌరాసియా నియామకపత్రం అందజేశారు. అలాగే, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోలి ఫణికుమారి, ఉపాధ్యక్షులుగా జి.గోవిందమ్మ, ఎం.విజయ, కార్యదర్శులుగా సీహెచ్.గిరిజ, బి.వెంకటలక్ష్మి, కోశాధికారిగా జి.విజయలక్ష్మి, సంయుక్త కార్యదర్శులుగా కె.నీలవేణి, బి.సుజాత, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి.పుష్పవతిని నియమించారు. ఈమేరకు ఖమ్మం శ్రీనివాసనగర్‌లోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అనిత మాట్లాడుతూ వేధింపులకు గురవుతున్న మహిళలు, యువతుల్లో ఆత్మస్థైర్యం నింపి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని తెలిపారు.

వితరణ

రఘునాథపాలెం: మండలంలోని చిమ్మపుడికి దసరా యశోద మృతిచెందగా.. ఆమె కుటుంబానికి మాజీ ఉప సర్పంచ్ గుత్తా వెంకటేశ్వర్లు చేయూతనిచ్చారు. ఈసందర్భంగా బుధవారం ఆయన 50 కేజీల బియ్యం అందజేశారు. నాయకులు కాలింగి వీరబాబు, గుండ్ల ముత్తయ్య, రాచర్ల రామ్మూర్తి, పోతురాజు ఉపేందర్, కనతాల భిక్షం, దశరథ గోపి, సచ్చు వీరబాబు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కల్కి
వినోద	భారతీయుడు 2
సాయిరాం	భారతీయుడు 2
ఆదిత్య	14 (తెలుగు)
శ్రీనివాస	కల్కి

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	80	బచ్చలికూర	4
వంకాయ	26		20
బెండకాయ	20	పాలకూర	3
పచ్చిమిర్చి	48		20
కాకర	50	చుక్కకూర	3
బోడ కాకర	260		20
బీర	30	తోటకూర	4
దొండ	30		20
పొట్లకాయ	50	గోంగూర	4
చిక్కుడు	56		20
గోరుచిక్కుడు	50	మెంతికూర	2
క్యాబేజీ	50		20
క్యాలీఫ్లవర్	40	కొత్తిమీర	1
ఆలుగడ్డ	40		40
చామగడ్డ	48	పుదీన	1
క్యారెట్	50		30
క్యాప్సికం	78	-ఖమ్మం వ్యవసాయం	

కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలి


మాట్లాడుతున్న మామిడి హనుమంతరావు

ఖమ్మం లీగల్: న్యాయవాదులు కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సీనియర్ న్యాయవాది, చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ మామిడి హనుమంతరావు అన్నారు. అడ్వకేట్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యాన కొత్త నేర చట్టాలపై బుధవారం నగరంలోని ఓ హోటల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐపీసీలోని కొన్ని సెక్షన్లను తొలగించి కొత్తగా భారతీయ న్యాయ సంహితలో కొత్త సెక్షన్లు చేర్చారన్నారు. సామాన్య ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత న్యాయవాదులదేనని, నిత్య విద్యార్థులుగా న్యాయవాదులు ఎప్పటికప్పుడు అధ్యయనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది ఈశ్వరప్రగడ హరిబాబు, ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాది బిచ్చాల తిరుమలరావు, సోహాస్ సొసైటీ అధ్యక్షుడు తాళ్లూరు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం


ఆశ్రమంలో సంక్షేమ సంఘం నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: తెలంగాణ నూర్‌బాషా, దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు షేక్.గాలిబ్‌సాహెబ్ మూడో వర్ధంతి సందర్భంగా బుధవారం మదర్‌థెరిస్సా అనాథ ఆశ్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా ఆధ్వర్యాన అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు షేక్ జానీబేగం, ప్రధాన కార్యదర్శి రహీం, జిల్లా అధ్యక్షుడు షేక్.రహీంబాషా, మహిళా అధ్యక్షురాలు షేక్ సకీనా, షేక్ సైదులు, నగర అధ్యక్షుడు షేక్ రసూల్, కార్యదర్శి సైదాహుస్సైన్, 56వ డివిజన్ అధ్యక్షుడు షేక్ మొగలాసాహెబ్, యూత్ నాయకులు పండు, షేక్ షరీఫ్, రజబల్లి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై ఆత్మహత్యపై విచారణ జరిపించాలి

ఖమ్మం మామిళ్లగూడెం: అశ్వారావుపేట ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్య ఘటనపై హైకోర్టు రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ ఇనుకొండ తిరుమలి డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక సంఘం కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సై ఆత్మహత్యకు కారకులైన అధికారులు, సిబ్బందిని విధుల నుంచి తొలగించడం కాకుండా పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి శిక్షించాలని తలిపారు. అలాగే, ఎస్సై కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కే.వీ.కృష్ణారావుతో పాటు భద్రు నాయక్, దేవల్ల నాగేశ్వరావు, పగిడిపల్లి నాగేశ్వరావు, భూక్యా శ్రీనివాస్‌నాయక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఏఈకి సన్మానం

నేలకొండపల్లి: విధి నిర్వహణలో ప్రతిభకు గాను నేలకొండపల్లి విద్యుత్ ఏఈ కె.రామారావు జిల్లా స్థాయిలో ఉత్తమ ఏఈగా అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా ఆయనను నేలకొండపల్లి కార్యాలయంలో బుధవారం పలువురు సన్మానించారు. వినియోగదారుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పరిష్కరిస్తుండడంపై అభినందించారు.

ప్రమాదవశాత్తు గేదె మృతి

నేలకొండపల్లి: ప్రమాదవశాత్తు గేట్ వాల్ గుంతలో పడిన గేదె మృతి చెందింది. మండలంలోని చెరువుమాధారంలో రైతు పాలకుర్తి ముత్తయ్యకు చెందిన గేదె రోజు మాదిరిగా బుధవారం మేతకు వెళ్తుండగా గ్రామ శివారులోని మిషన్ భగీరథగేట్ వాల్ గుంతలో ప్రమాదవశాత్తు పడింది. అందులో నుంచి బయటకు రాలేక మృతి చెందింది. కాగా, గేట్ వాల్‌పై మూత లేకపోవడంతో ప్రమాదం జరిగినందున పరిహారం చెల్లించాలని రైతు కోరాడు.

మెళకువలు పాటించి దిగుబడులు సాధించాలి


అవగాహన కల్పిస్తున్న నరసింహారెడ్డి

నేలకొండపల్లి: రైతులు పంట మెళకువలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని క్రిస్టాల్ కంపెనీ రీజినల్ మార్కెటింగ్ హెడ్ నరసింహారెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వరిలో కలుపు నివారణ కోసం సికోసాను వాడాలని, కాండం కుళ్లు తెగులు కోసం మెంటర్, దోమపోటుకు కోల్సార్ మందు వాడితే అధిక దిగుబడులు సాధించవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల మార్కెటింగ్ ప్రతినిధి పూర్ణజిత్ పుమిక్స్, జోనల్ మార్కెటింగ్ మేనేజర్ కె.ప్రశాంత్, రీజినల్ బిజినెస్ హెడ్ శ్రీనివాస్, రామాంజనేయులు, ఏఈఓ భవాని, చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు దీరావత్ రాధాకృష్ణమూర్తి, రైతు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్‌కు అదనపు గదుల కేటాయింపు

ఖమ్మం స్పోర్ట్స్: నగరంలోని జమ్మిబండలోని ప్రైమరీ పాఠశాలలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్)కు కేటాయించిన గదులను బుధవారం రాత్రి జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ పరిశీలించారు. పనులు వేగవంతంపై సంతృప్తి వ్యక్తం చేశారు. కేవలం రెండు గదులు ఎస్‌జీఎఫ్ నిర్వహణకు సరిపోవని, టోర్నమెంట్‌కు వెళ్లే సమయాన క్రీడాకారులకు ఇబ్బందవుతుందని అదనపు గదులు కేటాయించాలని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. మరో రెండు గదులను కేటాయించే విధంగా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నర్సింహామూర్తి, షఫీక్ హమ్మద్, పీ.వీ.రమణ, సైదేశ్వరరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైను కలిసిన కాంగ్రెస్ నాయకులు

కామేపల్లి: కామేపల్లి ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సాయికుమార్‌ను కామేపల్లి మండల పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. గింజల నర్సింహారెడ్డి, దమ్మలపాటి సత్యనారాయణ, గుజ్జర్లపూడి రాంబాబు, నల్లమోతు లక్ష్మయ్య, ధనియాకుల హన్మంతరావు, బానోత్ రాందాస్, మాలోత్ సరిరాం నాయక్, గోపీరెడ్డి, వేణు, తదితరులున్నారు.

ఐఐటీ విద్యార్థికి సన్మానం

రఘునాథపాలెం: మండలంలోని కోయచలక గ్రామానికి చెందిన మేళ్ల చెరువు లక్ష్మీనారాయణ, మాధవి దంపతుల కుమారుడు మనితేజ ఐఐటీలో సీటు సాధించడంపై బుధవారం గ్రామస్తులు విద్యార్థిని సన్మానించిఅభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదంశెట్టి సీతారాములు, చెరుకూరి సీతారాములు, అమర అప్పారావు, చెరుకూరి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై ఆరోపణలు సరికాదు

తిరుమలాయపాలెం: మండలంలోని ఎర్రగడ్డ పంచాయతీ కార్యదర్శిపై బీఆర్‌ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ఆరోపణలు మానుకోవాలని మాజీ సర్పంచ్ గడ్డికొప్పుల రాజు సూచించారు. తిరుమలాయపాలెంలో బుధవారం గ్రామ నాయకులు సమావేశం కాగా, రాజు మాట్లాడారు. మహిళా కార్యదర్శి అని చూడకుండా దుర్భాషలాడుతూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టడం గర్హనీయమన్నారు. ఈవిషయమై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లం శ్రీధర్, చీమ లక్ష్మయ్య, గద్దల వెంకటయ్య, రామయ్య, వరప్రసాద్, నిరణ్‌కుమార్, సుధాకర్, శ్రీనివాసరావు, ప్రసన్న, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వంద పడకల ఆస్పత్రిని తరలించొద్దు


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీను

తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెంకు మంజూరైన వంద పడకల ఆస్పత్రిని కూసుమంచికి తరలించాలనే ఆలోచన విరమించుకుని వెంటనే పనులు ప్రారంభించాలని సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను డిమాండ్ చేశారు. తిరుమలాయపాలెంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో వంద పడకల ఆస్పత్రి కోసం గత ఏడాది అఖిలపక్షం ఆధ్వర్యాన ఉద్యమిస్తే అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం మంజూరు చేసి రూ.26కోట్లు కేటాయించిందన్నారు. కానీ ఇప్పటివరకు ఆస్పత్రిలో సరిపడా సౌకర్యాలు సమకూర్చకపోగా, డాక్టర్లు, సిబ్బందిని నియమించలేదన్నారు. దీనికి తోడు ఉద్యోగుల బదిలీ కౌన్సెలింగ్‌లో తిరుమలాయపాలెం ఆస్పత్రిని ఆన్‌లైన్‌లో చూపడం లేదని, ఇకనైనా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించి తిరుమలాయపాలెం ఆస్పత్రిని వంద పడకలుగా అప్‌గ్రేడ్ చేసే విషయమై చొరవ చూపాలని కోరారు. నాయకులు కొలిచలం స్వామి, మద్దినేని శ్రీనివాస్, ఇప్పల నవీన్‌కుమార్, కల్వకుంట్ల ప్రసాద్, నెర్సుల ఉప్పలయ్య, పాండవుల నాగేశ్వరరావు, సోమపొంగు రాము, బాషా, శ్రీను, నెర్సుల వెంకటేష్, పి.ముత్తయ్య, పచ్చిపాల లింగస్వామి, తురక వెంకన్న కొమ్ము వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

ఖమ్మం సహకారనగర్: జిల్లాలో బదిలీ అయిన ఉపాధ్యాయులను తక్షణమే రిలీవ్ చేయాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్‌జీటీ ఉపాధ్యాయులను నూతన పాఠశాలలో చేరేలా అనుమతించాలని, తద్వారా స్టేషన్ సీనియార్టీ కోల్పోకుండా ఉంటారన్నారు. బదిలీ ప్రక్రియలో వెబ్ ఆప్షన్లు పెట్టుకునే సమయం తక్కువగా ఉండడంతో కొందరు ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అనంతరం ఇటీవల పదవీ విరమణ పొందిన రమణారావు, రహీముద్దీన్, మోహన్‌దాస్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి రంగారావు, నాయకులు విజయ్, అమృత్ కుమార్, శేఖర్, సుజాత, కందుల వెంకట్ నరసయ్య, సైదయ్య, పాకాల రమేష్ గుడిపూడి శ్రీనివాస్, గుత్తా శ్రీనివాసరావు, హుస్సేన్, నరసింహారావు, రత్నకుమార్, రమేష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

కారంచేడు అమరవీరులకు నివాళి

ఖమ్మం మామిళ్లగూడెం: కారంచేడులో జరిగిన నరమేధానికి 39 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మాల గుతపదెబ్బరాష్ట్ర నాయకుడు దారా వెంకయ్య ఆధ్వర్యాన బుధవారం రాత్రి ఖానాపురం అంబేడ్కర్ సెంటర్‌లో అమరవీరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, లింగనబోయిన లక్ష్మణ్, సురేష్, కొంగర శ్రీను, గోపాల్, దుర్గారావు, కవిత, కల్పన, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

సంతాపం..

ఖమ్మంవన్‌టౌన్: నగరంలోని 24వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ, మున్నూరు కాపు నాయకులు గంగిశెట్టి శ్రీనివాస్ మాతృమూర్తి సీతమ్మ దశదిన కర్మకు హాజరై నివాళులర్పించి సంతాపం తెలిపారు. నివాళులర్పించిన వారిలో మున్నూరుకాపు రాష్ట్ర కార్యదర్శి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శెట్టి రంగారావు, సీనియర్ నాయకులు పొదిల రవికుమార్, కొత్తా సీతారాములు, మున్నూరు కాపు నగర అధ్యక్షుడు మదూరి పూర్ణ, ఐఎన్‌టీయూసీ నగర అధ్యక్షుడు నరాల నరేష్‌నాయుడులతో పాటు కనిశెట్టి నర్సయ్య, జీవీవీఎల్ నర్సింహారావు, సముద్రాల శ్రీనివాస్, తిరుమలశెట్టి జయ ప్రకాష్, తదితరులు ఉన్నారు.

సాయి మందిరాల్లో అభిషేకాలు.. సత్యవ్రతాలు


వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు

ఖమ్మంగాంధీచౌక్: గురుపౌర్ణమి సందర్భంగా నగరంలోని గాంధీచౌక్ శ్రీ వరప్రధాత షిర్డీ సాయిబాబా మందిరంలో బుధవారం సాయినాథుడికి చందనం(గంధం)తో అభిషేకం చేసి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం భక్తులు బాబాను దర్శించుకున్నారు. శ్రీసాయి సత్య వ్రతాల్లో సాయి మాలలు ధరించిన భక్తులు దంపతులతో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మందిర చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి అర్వపల్లి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు. హర్కారా బావి రోడ్ రంగనాయకుల గుట్టపై ఉన్న శ్రీ కృష్ణ సాయి ఆశ్రమంలో పండ్ల రసాలతో సాయినాథుడికి అభిషేకం చేశారు. అనంతరం సుదర్శన హోమం నిర్వహించారు. సాయంత్రం లక్ష తులసి అర్చన కార్యక్రమం జరిగింది. ఆశ్రమం చైర్మన్ లగడపాటి రామారావు ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో దూబగుంట్ల స్వరాజ్య లక్ష్మి, మైలవరపు కృష్ణకుమారి, కలకోట కృష్ణారావు, ఓరుగంటి మురళి కృష్ణ పాల్గొన్నారు.